www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
ఆదివారం | 08 | మార్చి | 2026 | పేజీలు: 08

# మెరుగైన వైద్య సేవలందించాలి

### నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మందమర్రి, అక్షిత ప్రతినిధి : జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డు లో నిర్మితమవు తున్న ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణం పనులను ఆకస్మికంగా సందర్శించి పనుల పురోగతిని ..మిగతా 2లో








## ప్రతి ఇంటికి

# సంక్షేమం ప్రగతి

### లక్ష్య సాధనకు అడుగులు

### రాష్ట్రంలోనే అగ్రభాగాన నల్గొండ

### 10 అంశాలు 99 రోజులు

### మంత్రులు కోమటిరెడ్డి, అడ్లూరి

నల్గొండ, అక్షిత ప్రతినిధి : ప్రజా పాలన– ప్రగతి ప్రణాళిక అమలులో నల్గొండ జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచాలని నల్గొండ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని ఉదయాదిత్య భవన్లో ప్రజాపాలన– ప్రగతి ప్రణాళిక పై నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా సన్నాహక సమావేశంలో వారు మాట్లాడుతూ ..మిగతా 2లో

# ఆత్మవిశ్వాసంతోనే లక్ష్య సాధన

### మహిళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

### మహబూబ్ నగర్ ఎంపి డికె.అరుణ

### జిల్లా కలెక్టరేట్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, మేయర్ జి.మమత,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి,మహిళా అధికారులు

### హెచ్ పివి టీకా పోస్టర్ ఆవిష్కరించిన ఎంపి, కలెక్టర్



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : మహిళలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మహబూబ్ నగర్ ఎంపి డికె.అరుణ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహబూబ్నగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమంలో మహబూబ్నగర్ ఎంపి డికె.అరుణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపి మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి డికె.అరుణ ..మిగతా 2లో

# చెత్తను ఊడ్చి.. చేతో పట్టుకొని..

### తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

### ఆడుతూ పాడుతూ వైస్ చైర్మన్ అందె మోహన్ శ్రమదానం

### ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో సిబ్బందిని ప్రోత్సహించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మోహన్

7





www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



## మెరుగైన వైద్య సేవలందించాలి

**మొదటి పేజీ తరువాయి...**



పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో ఉంచేందుకు ప్రభుత్వం ఆసుపత్రి నిర్మాణ పనులను చేపట్టిందని, ఈ క్రమంలో పనులు వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. 129.25 కోట్ల రూపాయలతో ప్రభుత్వ ఆసుపత్రి, 23.75 కోట్ల రూపాయలతో క్రిటికల్ కేర్ విభాగం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం సాయికుంట ప్రాంతంలో నిర్మిస్తున్న ప్రభుత్వ నర్సింగ్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మవిశ్వాసంతోనే లక్ష్య సాధన

**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ మహిళలు చాలా సందర్భాల్లో కుటుంబం, ఉద్యోగ బాధ్యతల కారణంగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం, వృత్తి జీవితాన్ని సమతుల్యంగా నిర్వహించగలరని తెలిపారు. అందువల్ల మహిళలు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మహిళలను ప్రమాదకరమైన గర్భాశయ క్యాన్సర్ నుంచి రక్షించేందుకు 14 నుంచి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు ఉచిత హెచ్‌పీవీ టీకాను కేంద్ర ప్రభుత్వం అందిస్తున్నదని తెలిపారు. ఈ టీకా తీసుకునేలా మహిళలు , మీడియా విస్తృతంగా అవగాహన కల్పించాలని ఎంపి కోరారు.

అలాగే మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులకు స్థానికంగా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి లిముద్రలి యోజన ద్వారా రుణాలు అందిస్తున్నదని తెలిపారు. దేశంలో మూడు కోట్ల మహిళ సంఘాల సభ్యులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని లక్ష్యం తో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.మహిళలు అన్ని రంగాల్లో విజయాలు సాధిస్తూ వికసిత భారత్ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె అన్నారు. మహబూబ్ నగర్ జిల్లాలో ముఖ్య పదవులు చాలా వరకు మహిళల చేతుల్లోనే ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, జిల్లా న్యాయమూర్తి, జిల్లా సంక్షేమాధికారి వంటి కీలక పదవుల్లో మహిళలు ఉన్నారని, తాను కూడా మహబూబ్‌నగర్ ఎంపీగా మహిళేనని పేర్కొన్నారు. అందువల్ల మహిళలు ధైర్యం , ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళలతో కలిసి కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా మాట్లాడుతూ మహిళలు తమ శక్తి సామర్థ్యాలు గుర్తించి తమ తమ రంగాల్లో రాణించాలని అన్నారు. మహిళలందరికీ కలెక్టర్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.మహిళల్లో హిమోగ్లోబిన్ స్థాయిలు తక్కువగా ఉన్నాయని,మంచి పోషకాహారం తీసుకోవాలని, మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని తెలిపారు. కుటుంబం ఉద్యోగ జీవితంలో ఒకరికి ఒకరు సహకరించుకుంటేనే మహిళలు విజయాన్ని సాధించగలరని అన్నారు.ప్రతి మహిళ తోటి మహిళకు సహకారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి డికె అరుణ, జిల్లా కలెక్టర్‌తో కలిసి హెచ్‌పివి టీకా కార్యక్రమానికి సంబంధించిన ఇంజెక్షన్‌ను ఆవిష్కరించడంతో పాటు అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు, వయో వృద్ధుల, దివ్యాంగుల సంక్షేమ అధికారిణి జరీనా, డిఆర్ డి.ఓ నర్సింహులు, డి.ఎం.హెచ్.ఓ డా.కె.కృష్ణ,డిఎస్.ఓ.గంప శ్రీనివాస్, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారిని డి.సునీత, డిపిఆర్ఓ శ్రీనివాస్,జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మాస్ మీడియా అధికారిని మంజుల, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులు, సీనియర్ సిటిజన్ సంఘం సభ్యులు, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపిఓలు, సూపర్వైజర్ లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి సంక్షేమం ప్రగతి

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు తెలియజేయడంతో పాటు, గ్రామాలలో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేయాలని చెప్పారు. అలాగే అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందించాల్సిన అవసరం ఉందని అన్నారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక పేరు మీద ముఖ్యమైన 10 అంశాల వారిగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నదని ,పరిసరాల పరిశుభ్రత, పెండింగ్ ఫైల్ పరిష్కారంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయంలో పరిసరాలను పరిశు భ్రంగా ఉంచడమే కాకుండా పెండింగ్ ఫైల్లను సైతం పరిష్కరించాలన్నారు. రైతులకు సంబంధించిన అంశాలు, సంక్షేమ కార్యక్రమాలు, మహిళలు, చిన్నపిల్లల భద్రత, రోడ్డు ప్రమాదాలు తదిత అంశాలపై ప్రజలకు స్పష్టంగా అవగాహన కల్పించాలని చెప్పారు. ప్రతినిత్యం జరిగే రోడ్డు ప్రమాదాలలో అనేక మంది చనిపోతున్నారని, అలా జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అవగాహన కల్పించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి పెండింగ్లో ఉన్న బిల్లులన్నిటిని సోమవారం లోపు రాష్ట్ర ప్రభుత్వం క్లియర్ చేయనుందని మంత్రి వెల్లడించారు. ఏప్రిల్ నుండి మరో విడత ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. వ్యవసాయంలో భాగంగా సోలార్ విద్యుత్ వినియోగించుకోవాలని, ప్రతిక్ ఫౌండేషన్ ద్వారా ఐటిపాముల గ్రామంలో 50 మంది స్వయం సహాయక మహిళా సంఘ లబ్ధిదారులకు 50 లక్షల రూపాయలను ఇచ్చి వారికి స్వయం ఉపాధి కల్పిస్తున్నామని చెప్పారు . 2028 జూన్ నాటికి ఎస్ఎల్ బీసీ ద్వారా సాగునీటి అందిస్తామని, డిండి ఎత్తిపోతల పథకం ద్వారా మునుగోడు, దేవరకొండ నియోజక వర్గాలకు సాగునీరు అందించే ప్రధాన కాలువల ఎత్తు 436 స్థాయి ఉండేలా చర్యలు తీసుకుంటామని, మూసిని ప్రక్షాళన చేసి తీరుతామని, జిల్లా కలెక్టర్లు నెలలో 15 రోజులు క్షేత్ర స్థాయిలో ఉండాలని, నిరంతరం తనిఖీలు, పర్యవేక్షణ చేస్తూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలా చూడాలని, రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకంగా చేపట్టిన ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో గ్రామాలలో పారిశుధ్యం, తాగునీరు, ఇతర కార్యక్రమాలను సవ్యంగా అమలు చేసేలా చూడాలని, పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలను సందర్శించాలని చెప్పారు. ఇప్పటివరకు గ్రామాలు,మున్సిపాలిటీలలో ప్రజాప్రతినిధులు లేని కారణంగా అనేక సమస్యలు ఉన్నాయని వాటి పరిష్కారానికి కృషి చేయాలని, మహిళలు, పిల్లలు, బాలికల సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. తమ ప్రభుత్వం ప్రజల కోసం అంకితమై పనిచేస్తుందని, ఎల్లప్పుడూ తాము ప్రజలకు అందుబాటులో ఉంటామని, ఏ సమస్య వచ్చినా గ్రామసభల ద్వారా తమ దృష్టికి తీసుకురావాలని, తాము ప్రజలకు అండగా నిలుస్తామని మంత్రి




వెల్లడించారు. జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర ఎస్సి,ఎస్టీ సంక్షేమ శాఖల మంత్రి అడ్లూరు లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలాన్ని ప్రజలకు చేరాల్సిన అవసరం ఉందని, అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో పథకాలను పేద ప్రజలకు అందేలా చూడాలని, ప్రభుత్వ ఆదేశాలను ఎవరు ఉల్లంఘించవద్దని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక అమలుపట్ల నిర్లక్ష్యం వహించవద్దని, ప్రభుత్వం పేద ప్రజల కోసం రేషన్ కార్డులు, సన్న బియ్యం, ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు బీమా, రైతు భరోసా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నదని, ఇవన్నీ కూడా ప్రజల వద్దకు నేరుగా వెళ్లేలా కార్యక్రమాలు రూపొందించడం జరిగిందని తెలిపారు. ఆయా షెడ్యూల్ తేదీలవారీగా కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, అధికారులు అందరూ బాధ్యతతో పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని, ప్రజాపాలన- ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక వాట్సాప్ ను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని, కార్యక్రమం విజయవంతం అయ్యేందుకు అధికారులందరూ సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని, అలాగే జిల్లా కలెక్టర్లు సైతం కార్యక్రమాన్ని ప్రతిరోజు పర్యవేక్షణ చేయాలని, ఏ రోజు చేసిన కార్యక్రమాలు ఆ రోజు నివేదిక రూపంలో రూపొందించాలని చెప్పారు.

రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక అమలులో భాగంగా మొదటి అంశమైన పరిశు భ్రత లో భాగంగా గ్రామపంచాయతీలకు గతంలో ఇచ్చిన ట్రాక్టర్లన్నీ సద్వినియోగం అయ్యేలా వినియోగంలోకి తీసుకురావాలని, రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య రాకుండా జిల్లా కలెక్టర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పాఠశాలల్లో విద్యార్థులు ,టీచర్ల సంఖ్య క్రమబద్దీకరించాలనిజ రైతులకు యూరియా సమస్య లేకుండా సక్రమంగా యూరియా అందేలా చూడాలని, సోలార్ విద్యుత్ పై ప్రజలు, రైతులను చైతన్యం చేయాలని, వేసవిలో విద్యుత్ కొరత రాకుండా సోలార్ విద్యుత్ ఉపయోగపడుతుందని, అధికారులు,ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో పనిచేస్తే ప్రజా పాలన- ప్రగతి ప్రణాళికలో సరైన ఫలితాలను రావడంతో పాటు, ప్రజల నుండి మంచి ఆదరణ వస్తుందని తెలిపారు.

ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు ,అధికారుల సమన్వయంతోనే ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం విజయవంతమవుతుందని, ప్రతి గ్రామంలో ప్రభుత్వం అమలు చేయనున్న పది అంశాలు ప్రజల వద్దకు తీసుకు వెళ్లేలా చూడాలని, ప్రభుత్వ పథకాలన్నీ పేదలకు అందేలా చూడాలని, గ్రామాలలో లో వోల్టేజ్ సమస్య, తాగునీటి సమస్య రాకుండా చూడాలని, ఇందిరమ్మ ఇళ్లలో ఎల్ వన్, ఎల్ టు, సమస్యలను పరిష్కరించాలని ,మిషన్ భగీరథ కింద అధికారులు ప్రత్యేక ప్రణాళిక రూపొందించుకుని తాగునీటి సమస్య లేకుండా చూడాలని,

ఎమ్మెల్సీ నెల్లికంట సత్యం, శంకర్ నాయక్ నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి నల్గొండ మేయర్ చైతన్య బుర్రి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు.

సమావేశం ప్రారంభమైన వెంటనే నల్గొండ జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 6 నుండి, జూన్ 12 వరకు ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అమలు చేసేందుకు ఆదేశించడం జరిగిందని ,ఇందులో భాగంగా 5 స్థాయిలలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అంతేకాకుండా 10 ప్రధాన అంశాలపై కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.

సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, నల్గొండ ఎస్ పి శరత్చంద్ర పవార్ లు మాట్లాడారు .

ఈ సమావేశానికి నాగార్జునసాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి, నల్గొండ, యాదాద్రి భువనగిరి, సూర్యాపేట జిల్లాలో అదనపు కలెక్టర్లు, అన్ని జిల్లాల అధికారులు, తదితరులు హాజరయ్యారు.

అనంతరం జిల్లా కలెక్టర్ సమావేశానికి హాజరైన వారందరి చేత ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై ప్రతిజ్ఞ చేయించారు.

# ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





**కలెక్టర్ కె.హరిత**

**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. శనివారం జిల్లాలోని దహేగాం మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, సరైన కారణం, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరయ్యే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాల/కళాశాలలను సందర్శించి సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. తరగతి గదులను సందర్శించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం రుచికరమైన పౌష్టిక ఆహారాన్ని అందించాలని తెలిపారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎలాంటి ఒత్తిళ్లకు గురి కాకుండా, ఎలాంటి భయం లేకుండా పరీక్షలకు హాజరయ్యేలా విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. గురుకులాన్ని పరిశుభ్రంగా ఉంచాలని అధికారులకు సూచించారు. స్వయం సహాయక సంఘాల సంబంధించిన నిర్మాణంలో ఉన్న వి.వో. భవనాన్ని పరిశీలించి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తూ సంబంధిత గుత్తేదారు సమన్వయంతో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాత్కాలిక ఒప్పంద పద్ధతిన పని చేస్తూ విధులకు గైర్హాజరు అయిన డాటా ఎంట్రీ ఆపరేటర్ రాబోజి ను విధుల నుండి తొలగించాలని, ఎలాంటి సమాచారం లేకుండా విధులకు గైర్హాజరైన ల్యాబ్ టెక్నీషియన్స్ సందీప్, వినోద్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందాలి

**జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి:** నాగర్ కర్నూల్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టికాహారం అందించడంతో పాటు పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు.

శనివారం తెల్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కిచెన్‌ను సందర్శించి కూరగాయలు తాజాగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని పరిశీలించారు. అలాగే వంట సరుకుల నాణ్యతను తనిఖీ చేసి, మెనూ ప్రకారం విద్యార్థులకు గుడ్లు అందజేయాలని సూచించారు.





పాఠశాలలో వంట మహిళలు కట్టెల పొయ్యిపై వంట చేయడం గమనించిన కలెక్టర్, త్వరలోనే సిలిండర్లు అందజేస్తామని కలెక్టర్ తెలిపారు. ఇకపై సిలిండర్లపైనే వంట చేయాలని కలెక్టర్ సూచించారు.

అలాగే పాఠశాల ఆవరణలో పీఎం శ్రీ నిధుల ద్వారా నిర్మిస్తున్న సైన్స్ ల్యాబ్, అదనపు తరగతి గదులను పరిశీలించి, నాణ్యత ప్రమాణాలతో నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.

భవన నిర్మాణ నాణ్యత, ప్రహరీ, ప్రవేశ మార్గాలు, గదుల రూపకల్పన, పచ్చదనం, మూత్రశాలలు, నైపుణ్యాభివృద్ధి కోసం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు.

పాఠశాల ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

ఇదే సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న సోషల్ స్టడీ ప్రాక్టీస్ టెస్ట్ పరీక్షలను కూడా కలెక్టర్ పరిశీలించారు. రానున్న పదవ తరగతి ఫలితాల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి విద్యార్థికి మెరుగైన బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

జిల్లా కలెక్టర్ వెంట డిపిఓ శ్రీరాములు , తెలకపల్లి సర్పంచ్ కొమ్ము చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ బాబు తదితరులు ఉన్నారు.

# పట్టణ అభివృద్ధిలో సీసీ రోడ్లు..

## ముస్సిపల్ వార్డుల సమగ్రాభివృద్ధి లక్ష్యం సీసీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ



**అచ్చంపేట, అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట పట్టణంలోని మున్సిపల్ వార్డుల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ తెలిపారు. శనివారం పట్టణంలోని మొదటి వార్డులో నిర్మించిన సీసీ రోడ్డును స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ గౌరీ శంకర్, మున్సిపల్ కమిషనర్ మురళితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ పట్టణంలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. పట్టణ అభివృద్ధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ, త్రాగునీరు, పారిశుద్ధ్యం వంటి అంశాలకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు.

ప్రజా పాలన--పట్టణ ప్రణాళికలో భాగంగా పరిసరాల పరిశుభ్రత ఎంతో ముఖ్యమని, ఈ విషయంలో అధికారులు మరియు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అనంతరం పట్టణంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే పరిశీలించారు. నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందించాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ అంతటి రజిత మల్లేష్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు వై. శ్రీనివాసులు, శారదమ్మ, రతన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా పటేల్ శ్రీనివాస్ రెడ్డి నియామకం





**గద్వాల ,అక్షిత న్యూస్:** గద్వాల కోర్టు న్యాయవాది పటేల్ శ్రీనివాస్ రెడ్డి గద్వాల కోర్టు 1వ అదనపు జిల్లా పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమించారు. నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టు నియామక పత్రాన్ని రాష్ట్ర డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ కిరణ్ కుమార్ రెడ్డి, గద్వాల కోర్టు 1వ అదనపు జిల్లా జడ్జి రవికుమార్ చేతుల మీదుగా ఆయన అందుకున్నారు. పటేల్ శ్రీనివాస్ రెడ్డిని న్యాయవాదులు అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



# పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

## పిహెచ్‌సి పరిశుభ్రతపై వైద్యులపై జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆగ్రహం





**నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి:** తెల్కపల్లి మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆకస్మికంగా సందర్శించారు.

ఆరోగ్య కేంద్రంలో ఉన్న అపరిశుభ్రతను గమనించిన జిల్లా కలెక్టర్ వైద్య సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న 99 రోజుల కార్యక్రమంలో తొలి థీమ్‌గా చేపట్టాల్సిన పరిశుభ్రత కార్యక్రమాలు ఎందుకు నిర్వహించలేదని వైద్యులను జిల్లా కలెక్టర్ ప్రశ్నించారు.

ఒక రోజు ముందుగానే పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించినప్పటికీ అమలు చేయకపోవడంపై కలెక్టర్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.

జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పరిశుభ్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికపై అధికారులు ఉదాసీనంగా ఉండొద్దని, 99 రోజుల తర్వాత పనిచేసిన వారికి ప్రశంసలు ఉంటాయని, పనిచేయని వారికి చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో పరిశుభ్రత కీలకమని పేర్కొన్నారు.

అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు.

ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను సందర్శించి వాటి పనితీరుపై సంబంధిత వైద్య, ఆరోగ్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవల కోసం వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఆసుపత్రి పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సిబ్బందికి ఆదేశించారు.

సాయంత్రం మరోసారి ఆరోగ్య కేంద్రాన్ని సందర్శిస్తానని, అప్పటివరకు పరిశుభ్రత కార్యక్రమాలను పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, వైద్యులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాము తనిఖీ

## జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రతి నెల నిర్వహించే ఈవీఎం గోదాము తనిఖీల్లో భాగంగా శనివారం జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయానికి సమీపంలో ఉన్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఈవీఎంల భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, సాంకేతిక అంశాలను సమగ్రంగా పరిశీలించారు. గోదాము వద్ద ఎలాంటి లోపాలు తలెత్తకుండా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు ఉండాలని, నిత్యం అప్రమత్తంగా పర్యవేక్షించాలని సంబంధిత భద్రత సిబ్బందికి కలెక్టర్ సూచించారు. పర్యవేక్షణ నివేదికల రిజిస్టర్ లో కలెక్టర్ సంతకాలు చేశారు ఈ తనిఖీల్లో ఎన్నికల విభాగం పర్యవేక్షకులు రవికుమార్, డిటి కల్పన, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు బాలకృష్ణ, ఎండి హుస్సేన్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మహిళల భద్రత కోసం షిటీం నిరంతరం కృషి

## మహిళలను వేధించిన ఇద్దరు ఆకతాయిలను అరెస్టుచేసిన జిల్లా షిటీమ్




**నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి:** మహిళలను వేధిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన షీ టీం ఎస్సై రజిత. నాగర్ కర్నూల్ బస్టాండ్ ఆవరణలో మహిళలను వేధిస్తున్నారని సమాచారంతో జిల్లా షీ టీం సభ్యులు ఎస్సై రజిత, ఏఎస్ఐ విజయలక్ష్మి మాఫ్టీ లో వెళ్లి బస్టాండ్ ఆవరణలో నిఘా పెట్టి మహిళలను వేధిస్తున్న ఇద్దరు నిందితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు.మహిళల భద్రతపై జిల్లా షీ టీం నిరంతరంగా పనిచేస్తుందని మరోసారి రుజువు చేశారు.

నాగర్‌కర్నూల్ షీ టీం ప్రతి వేధింపు ఫిర్యాదును తీవ్రంగా తీసుకుంటుందని, మహిళల భద్రత కోసం ఆకతాయిల పై కఠిన చర్యలు తీసుకుంటామని, షిటీమ్ టీమ్ 24/7 నిరంతరం అలర్ట్‌గా ఉంటుందని, మహిళలు ఎవరైనా వేధింపులు, సతాయింపులకు గురైతే భయపడకుండా వెంటనే జిల్లా షీ టీం నంబర్ 8712657676, దయల్ 100 ను సంప్రదించాలని షి టీం ఎస్సై రజిత తెలిపారు.

# బాల్య వివాహాలను అరికడదాం వంగూర్ ఎస్ఐ మహేష్




**నాగర్ కర్నూల్,అక్షిత ప్రతినిధి:** బాల్య వివాహాలు అరికడదామని వంగూర్ ఎస్ఐ మహేష్ అన్నారు. శనివారం కోనేరు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రచార రదయాత్ర లో భాగంగా మండల కేంద్రంలో బాల్య వివాహాలపై వారు మాట్లాడారు. ఆడపిల్లలకు18, మగ పిల్లలకు 21, నిండిన తర్వాతనే వివాహాలు చేయాలని. సూచించారు. వాల్ పోస్టర్లను వారు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు ఆంజనేయులు జాకీర్ హుస్సేన్ జ్యోతి మరియు హెడ్ కానిస్టేబుల్ పాండు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపండి.!బాల్య వివాహాల్ని...

## 18 సం॥లలోపు బాలికలకు వివాహము చేయడం చట్టరీత్యానేరం

## అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేట.అక్షిత ప్రతినిధి:** బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టడానికి సమాజంలోని ప్రతి వ్యక్తి బాధ్యత వహించాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు .నాగర్ కర్నూల్ జిల్లాలోని కోనేరు స్వచ్ఛంద సేవా సంస్థ, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థల ఆధ్వర్యంలో, లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో బాల్య వివాహ విముక్తి ప్రచార రథయాత్ర శనివారం అచ్చంపేట మండలం పరిధిలోని నడింపల్లి గ్రామంలో రథయాత్ర ద్వారా ప్రజలకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మాట్లాడుతూ.. "జిల్లాలో ఇప్పటికీ బాల్యవివాహాలు జరుగుతున్నాయి. వీటిని నిర్మూలించడానికి అవగాహన కల్పించడం చాలా అవసరం. స్వచ్ఛంద సంస్థలు ఈ దిశగా చేస్తున్న ప్రయత్నాలు అభినం దనీయం. వంద రోజుల బాల్యవివాహ విముక్త క్యాంపెయిన్కు అందరూ సహకరించాలి" అని అన్నారు.

గ్రామంలో ఏ ఒక్క బాల్య వివాహ కాకుండా గ్రామపంచాయతీ ద్వారా గ్రామంలో బాల్య వివాహాలు జరగని రహితంగా కృషి చేయాలని అన్నారు. ముందుగా బాల్య వివాహాల రథం డిస్ప్లే బోర్డుపై సంతకం చేశారు. ఈ కార్యక్రమంలో . నడింపల్లి గ్రామం సర్పంచ్ పద్మ. మాజి ఎంపీపీ రామనాథం. పాఠశాల ఉపాధ్యాయులు .కోనేరు సంస్థ ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఆంజనేయులు. . ఏరియా కోఆర్డినేటర్లు జాకీర్ హుస్సేన్ .శ్రీనివాస్ యాదవ్. మోబిలైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ





**అచ్చంపేట ,అక్షిత ప్రతినిధి:** అచ్చంపేట మండలం అంకిరోని పల్లి గ్రామానికి చెందిన శాంతి, సేవ్య నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభోత్సవంలో పాల్గొన్న..టిపిసిసి ఉపాధ్యక్షులు, డిసిసి అధ్యక్షులు ఉ అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు, పేద ప్రజల ఆత్మగౌరవవే ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం.అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు అందజేస్తామని, లబ్ధిదారురులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రతీ పేద కుటుంబానికి సొంత ఇల్లు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని, అర్హులు అయిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వచ్చేలా చర్యలు తీసుకుంటాంమని తెలిపారు.. ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా స్థానిక శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ కి లబ్ధిదారులు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.. అనంతరం ప్రభుత్వం మంజూరు చేసిన ఇంటిని నిర్మించుకున్న లబ్ధిదారున్ని ఎమ్మెల్యే శాలువతో సన్మానించారు..

# 9 నుండి జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు

### నందిని అవార్డ్స్ 2026 అందజేస్తాం

### మిర్యాలగూడ సాంస్కృతిక కళా కేంద్రం అధ్యక్ష కార్యదర్శులు రామావతారం, కృష్ణమూర్తి



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :** రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ, ఎఫ్ డిసి మిర్యాలగూడ సాంస్కృతిక కళాకేంద్రం సంయుక్తంగా జాతీయస్థాయి పద్య నాటక, సాంఘిక నాటిక పోటీలు, నృత్యోత్సవాలు ఈనెల 9 నుండి ఈనెల 15 వరకు వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు టి.రామచంద్రరావు పర్యవేక్షణలో నిర్వహించనున్నట్టు అధ్యక్షులు పి రామావతారం, ప్రధాన కార్యదర్శి పులి కృష్ణమూర్తి, కోశాధికారి పి వెంకటలక్ష్మినారాయణశర్మలు తెలిపారు. శనివారం నల్గొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలోని నాటక నాటిక పోటీలు నిర్వహించే వేదిక కళాభారతి మినీ రవీంద్ర భారతి ఆడిటోరియం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ నాటకొత్సవాలను రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రారంభిస్తారని ఎంపి కె. రఘువీర్రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కె. శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, మునిసిపల్ చైర్మన్ చిలుకూరు సుధాబాలకృష్ణ, వైస్ చైర్మన్ గుడిపాటి శిరీష నవీన్ పాల్గొంటారని తెలిపారు. జాతీయస్థాయి పోటీలకు, ప్రతిభ కనబరిచిన కళాకారులకు నందిని అవార్డ్స్ 2026 అందజేయనున్నామని తెలిపారు. ఈనెల 9 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు కళ్యాణ మండోదరి పద్య నాటకం మహబూబ్ నగర్ జిల్లా నవజ్యోతి కళామండలి జడ్చర్ల వారిచే ప్రదర్శించబడుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు సభ ప్రారంభం తడకమళ్ళ రామచంద్రరావు రచించిన నాటకాల అవిష్కరణ, రాత్రి 7 గంటలకు త్యాగ శ్యామ దీక్ష తార్ ఆరాధన సప్తహంలో భాగంగా ఎన్ సి ఆర్ సంగీత పరిషత్ ద్వారా సంగీత కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈనెల 10 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 2:30 గంటలకు శివ లీలలు పద్య నాటకం, కడప జిల్లా పొద్దుటూరు శ్రీ వెంకట సాయివెలుగు కళాకారుల సమాజం సాయంత్రం 5 గంటలకు గుంటూరు జిల్లా తెనాలి, అద్దేపల్లి ఆరాధ్య ఆర్ట్స్ వారిచే ఎవరు సాంఘిక నాటిక ప్రదర్శించబడుతుందన్నారు సాయంత్రం 6 :30 గంటలకు తరమెల్లి పోతుంది సాంఘిక నాటిక, గుంటూరు జిల్లా శ్రీ కరుణం సురేష్ మెమోరియల్ థియేటర్ చే, అభినయ ఆర్ట్స్ గుంటూరు, రాత్రి 8 గంటలకు ఇంద్రప్రస్థం సాంఘిక నాటిక, గుంటూరు జిల్లా అభినయ ఆర్ట్స్ చే ఇంద్రప్రస్తం సాంఘిక నాటిక ప్రదర్శించబడుతుందన్నారు. ఈనెల 11 ఉదయం 10 గంటలకు పాటల పోటీలు మధ్యాహ్నం 3 గంటలకు హైదరాబాద్ నవ క్రాంతి కల్చర్ అసోసియేషన్ భక్త ప్రహ్లాద, సాయంత్రం 6 గంటలకు ఉరి సాంఘిక నాటిక వెలగలేరు థియేటర్ ఆర్ట్స్ వెలగలేరు. రాత్రి 7:15 గంటలకు వేదాంతం సాంఘిక నాటిక శ్రీ షిరిడి సాయి కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ అనకాపల్లి, రాత్రి 7:15 గంటలకు శ్రీ షిర్డీ సాయి కల్చరల్ బివికె క్రియేషన్స్ కాకినాడ తితీక్ష సాంఘిక నాటిక,

ఈనెల 12 ఉదయం 10 గంటలకు పాటల పోటీలు, మధ్యాహ్నం 2 గంటలకు హర్ష క్రియేషన్స్ విజయవాడ చెరిగిపోని చిరునామా సాంఘిక నాటిక. మధ్యాహ్నం 3:30 గంటలకు టిబిఆర్ హైదరాబాద్ త్యాగశీలి దబిధీ మహర్షి పద్య నాటిక . రాత్రి 7 గంటలకు నటరాజ డ్రామాటిక అసోసియేషన్ పెందుర్తి విశాఖపట్నం నీళ్లు సాంఘిక నాటిక. రాత్రి 8:15 గంటలకు మయూరి ఆర్ట్స్ క్రియేషన్స్ వరంగల్ వివాహబంధం సాంఘిక నాటిక, ఈనెల 13 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు మోహిని భస్మసురా పద్య నాటకం అక్కినేని సాంస్కృతిక సమాజం విజయనగరం చె మోహిని భాస్మాసుర పద్య నాటకం, సాయంత్రం 6 గంటలకు గేమ్ సాంఘిక నాటిక సిరిమువ్వ కల్చరల్ హైదరాబాద్ గేమ్ సాంఘిక నాటకం, సాయంత్రం 7:15 గంటలకు గోవాడ క్రియేషన్స్ హైదరాబాద్ అమ్మ చెక్కిన బొమ్మ సాంఘిక నాటిక, ఈనెల 14 ఉదయం 10 గంటలకు నృత్యోత్సవాలు, మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ ఖడ్గ తిక్కన్న పద్య నాటకం డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ ఆధ్వర్యంలో ఖడ్గ తిక్కన్న పద్య నాటకం . రాత్రి 7 గంటలకు ఇది కొత్త కథ సాంఘిక నాటిక డాక్టర్ రామన్ ఫౌండేషన్ శ్రీ సాయిబాబా నాట్యమండలి విజయవాడ ఆధ్వర్యంలో ఇది కొత్త కథ సాంఘిక నాటకం, ఈనెల 15 ఉదయం 10 గంటలకు కర్నూలు టీజివి కళాక్షేత్రం ఆధ్వర్యంలో సై సైరా నరసింహారెడ్డి పద్య నాటకం, మధ్యాహ్నం 2:30 గంటలకు రౌతు అప్పలనాయుడు కల్చరల్ ట్రస్ట్ గ్రామం పెద్ద మేరంగి పార్వతీపురం మన్యం ఆధ్వర్యంలో యమతీర్పు సాంఘిక నాటకం, మధ్యాహ్నం 3: 30 గంటలకు శ్యామలాంబ ఫైనాన్స్ అసోసియేషన్ హైదరాబాద్ ఆధ్వర్యంలో స్త్రీ సూక్తం నాటకం ప్రదర్శిస్తారని, రాత్రి 7 గంటలకు ముగింపు సభలో బహుమతుల, నందిని అవార్డులు 2026 ఉత్తమ కళాకారులకు బహుకరించనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ప్రేక్షకులు అధిక సంఖ్యలో పాల్గొని నాటక, నాటిక పోటీలు జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో కళా కేంద్రం ప్రచార కార్యదర్శి మామిడాల ఉపేందర్, సభ్యులు సరస్వతి, శైలజ, సిహెచ్. బాబురావు, పి. శ్రీనివాస్ రావు, ఎల్లయ్యలు పాల్గొన్నారు.

# హక్కులను పరిపూర్ణంగా ఆస్వాదించాలి

### షాద్ నగర్ అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ స్వాతి రెడ్డి

### షాద్ నగర్ బ్లాక్ ఆఫీస్ గ్రౌండ్ వాకర్స్, యోగా సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** మహిళలు తమ హక్కులను పరిపూర్ణంగా ఆస్వాదించిన నాడే అభివృద్ధి సాధ్యమవుతుందని షాద్ నగర్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ స్వాతి రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక బ్లాక్ ఆఫీస్ గ్రౌండ్ వాకర్స్, యోగా సభ్యుల సంయుక్త ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మున్సిపాలిటీలోని పారిశుద్ధ మహిళా కార్మికులకు మధ్యాహ్న భోజన టిఫిన్ బాక్స్, టవల్స్ అందజేసి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమానికి అడిషనల్ డిస్టిక్ జడ్జ్ స్వాతి రెడ్డి, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సాహితీలు ముఖ్య అతిథులుగా హాజరై పారిశుద్ధ్య కార్మికులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జడ్జి స్వాతి రెడ్డి మాట్లాడుతూ.. తల్లి తన పిల్లలపై వివక్ష చూపకుండా పెంచి పెద్ద చేయాలని సూచించారు. అలాగే వారు భావి భారత పౌరులుగా ఎదిగేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. మహిళలు తమ హక్కులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకొని అభివృద్ధికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జడ్జ్ స్వాతి రెడ్డి వాకర్, యోగా సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.

షాద్ నగర్ జూనియర్ సివిల్ జడ్జి కుమారి సాహితి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా సామాజికంగా అన్ని రంగాలలో రాణించాలని పిలుపునిచ్చారు. మహిళలు కేవలము ఇంటికే పరిమితం కాకుండా సమాజంలో జరిగే మంచి కార్యక్రమంలో పాల్గొని తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సభ్యులు గుండుబావి శ్రీనివాస్ రెడ్డి, దిడ్డి గోపాల్, బుచ్చన్న, భవాని వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇప్పలపల్లి గ్రామంలో ప్రజా పాలన

### ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలు






**అచంపేట అక్షిత ప్రతినిధి:** పదర మండలం పరిధి లోని ఇప్పలపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్ ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతీష్టాత్మకంగా తలపెట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా 2వ రోజు కార్యక్రమంలో భాగంగా ఇప్పలపల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ, అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలల వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాలను గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్ మరియు గ్రామ కార్యదర్శి గోపి సమక్షంలో గ్రామ పారిశుద్ధ్య కార్మికులు సహకారంతో పారిశుద్ధ్య పనులు చేయించడం జరిగింది, గ్రామ సర్పంచ్ రాత్లావత్ గేమ నాయక్ మరియు కార్యదర్శి గోపి ఇరువురూ కూడా పాఠశాల మరియు అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి సమస్యలు తెలుసుకొని పాఠశాల ఁ అంగన్వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెరగాలని నాణ్యమైన భోజనం మరియు విద్య అందించాలని అందుకు గ్రామ పంచాయతీ పూర్తి స్థాయిలో సంహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ రాగి సాలమ్మ, వార్డు సభ్యులు , గ్రామ ప్రజలు , గ్రామ పంచాయతీ సిబ్బంది మరియు సామాజిక కార్యకర్త రామావత్ సేవ పాల్గొన్నారు.

# రోడ్లు ఊడ్చి చెత్త ఎత్తి

### పట్టణ పారిశుద్ధ్యశీలో భాగంగా రోడ్లు ఊడ్చి చెత్త ఎత్తిన మేయర్, డిప్యూటీ మేయర్





**మహబూబ్ నగర్, అక్షిత న్యూస్:** మాహబూబ్ నగర్ కార్పొరేషన్ లోని 6,7,18,19,28,29 డివిజన్లల్లో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ కార్యక్రమంలో మహబూబ్ నగర్ కార్పొరేషన్ మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ మారేపల్లి సురేందర్ రెడ్డి పాల్గొని పరిసరాల పరిశుభ్రత కార్యాచరణ భాగంగా రోడ్లు ఊడ్చి చెత్త ఎత్తిన ప్రజలకు పరిసరాల ప్రాంతలు శుభ్రంగా ఉంచుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. మన పరిసరాల ప్రాంతంలు పారిశుద్ధ్యంగా ఉంటేనే మన ఆరోగ్యం కూడా మంచి ఉంటుంది అని సందేశము ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామంజుల రెడ్డి కార్పొరేటర్లు, నస్రీన్ జహగీర్, అయిషా సిద్దిఖా ముజీబ్, శ్రీలత వెంకటేష్, రామస్వామి, మంజుల శ్రీశైలం, మధు మోహన్, అధికారులు, వార్డు ఆఫీసర్స్,ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల పంచాయతీ అధికారిణిని సన్మానించిన ఈ పంచాయతీ ఆపరేటర్లు



వలిగొండ/ అక్షిత న్యూస్: వలిగొండ మండలం ఇన్చార్జి మండల పంచాయతీ అధికారిణిగా బాధ్యతలు స్వీకరించిన వై. ప్రేమలతను శనివారం ఈ పంచాయతీ ఆపరేటర్లు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మండలం ఈ పంచాయతీ ఆపరేటర్లు భవాని, రమేష్, శివ పాల్గొన్నారు.

## టాలెంట్ స్కూల్లో అగ్ని ప్రమాదాల నివారణకై అవగాహన కార్యక్రమం



సత్తుపల్లి, అక్షిత న్యూస్: స్థానిక సత్తుపల్లి టాలెంట్ స్కూల్లో అగ్ని ప్రమాదాలపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలు,నివారణ కార్యక్రమాలు, అగ్ని ప్రమాదాలలో గాయపడిన వ్యక్తులను ఏ విధంగా రక్షించాలి ? రెస్క్యూ మెథడ్ ద్వారా ప్రజలను ఏ విధంగా కాపాడాలి? మన ఇంట్లో జరిగే గ్యాస్ ప్రమాదాలు, సిపిఆర్ విధానం మీద ఇతరులను ఏ విధంగా రక్షించాలి? అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన నివారణ మార్గాలు అనే అంశాల మీద స్థానిక సత్తుపల్లి అగ్నిమాపక శాఖ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వై.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ రమేష్, జీ రవికాంత్, వై.అనిల్ కుమార్, కే బాబురావు, టాలెంట్ స్కూల్ కరెస్పాండెంట్ పులి శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పులి అరుణ, స్కూల్ ఇంచార్జ్ శంకర్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నాగార్జున స్కూల్లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం




రామన్నపేట అక్షిత ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని శనివారం నాగార్జున స్కూల్లో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు సమాజానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప మహిళామణుల వేషధారణలో రావడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ నాగరాజు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో తమ కర్తవ్య నిర్వహణలో ముందుంటూ ప్రత్యేకతను చాటుకుంటున్నారన్నారు. విద్యార్థినిల ఉన్నతమైన చదువు సమాజాభివృద్ధికి నాంది అన్నారు. స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ మాట్లాడుతూ ఈ మహిళా దినోత్సవం థీమ్ గివ్ టు గైన్. మహిళలకు ఇచ్చే గౌరవం, సహకారం, అవకాశాలు మనందరి వృద్ధికి దోహదం చేస్తాయన్నారు. మహిళలు అన్ని రంగాల్లో తమ ప్రాతినిధ్యాన్ని కొనసాగించాలని ఆకాంక్షించారు. మహిళా ఉపాధ్యాయులను శాలువతో సత్కరించారు.ఈ కార్యక్రమం లో స్కూల్ సిబ్బంది సంధ్య స్వప్న విజయశ్రీ,లత,నరసింహ,వినిష తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదకు గూడే లక్ష్యం



**పేదలకు అండగా ప్రభుత్వం**

**షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"**

**ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం చేయించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..**

**దేవుని గుడి తండాలో రూ.7 లక్షలతో సీసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన**

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : పేద ప్రజలకు ఉండడానికి ఒక చిన్న ఇల్లు చాలు.. ఇది ప్రతి ఒక్కరి జీవితాశయం.. కానీ నిరుపేదలకు ఆ అవకాశం ఉండదు.. అందుకే ప్రభుత్వం పేదవాడికి గూడు ఇవ్వాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం చుట్టింది.. ఈ క్రమంలోనే కేశంపేట మండలం దేవుని గుడి తాండాలో లబ్ధిదారులు సంతోషి, జయేందర్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటికి గృహప్రవేశం జరిపించారు. శనివారం షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా దేవుని గుడి తండాలో రూ.7 లక్షలతో సీసీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు లబ్ధిదారు తన ఆడపడుచుగా భావిస్తూ వారికి నూతన వస్త్రాలను అందించారు. ప్రేమాభిమానాలతో వారి కుటుంబంతో మాట్లాడి వాళ్ళ గుండెల్లో ఆనందాన్ని నింపారు. ఇందిరమ్మ ఇల్లు కాంగ్రెస్ ప్రభుత్వం తమకు మంజూరు చేయడం, తమ చిరకాల వాంఛను నెరవేర్చడం చాలా ఆనందంగా ఉందని లబ్ధిదారులు ఈ సందర్భంగా తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

**ఇంటి కల తీర్చేది కాంగ్రెస్ మాత్రమే..**
**ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

ఎప్పుడైనా సరే నిరుపేదల ఇంటికలను తీరుస్తున్నది ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గతంలో ప్రధానిగా ఇందిరాగాంధీ నిరుపేదలకు ఇండ్లు నిర్మించి ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, తర్వాత కాలంలో ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి కూడా ఇందిరమ్మ పేరిట ఎందు ఇచ్చారని గుర్తు చేశారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇండ్లను అర్హులందరికీ ఇస్తున్నారని అన్నారు. ప్రస్తుతం ఇందిరమ్మ ఇల్లు పూర్తి కావడం, వాటికి గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భవిష్యత్తులో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందేలా ఏర్పాట్లు చేస్తామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి సభ్యురాలు విశాల శ్రావణ్ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు

### లక్ష్మాపురం అంగన్వాడీ కేంద్రంలో

# బాలామృతం కోడిగుడ్ల పంపిణీ

**చిన్నారుల ఆరోగ్య అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత అవసరం**

**గర్భిణీలు బాలింతలు కిషోర బాలికలకు పోషకహారాలు ప్రధానం**

**రక్తహీనత నివారణకు ఐరన్ ప్రోటీన్ అధికంగా ఉన్న ఆహారం తీసుకోవాలి**

**ప్రతి చిన్నారికి షెడ్యూల్డ్ ప్రకారం వ్యాక్సిన్లు వేయించడం తప్పనిసరి**

**లక్ష్మాపురం గ్రామ సర్పంచ్ ఆరోగ్య లక్ష్మి కమిటీ చైర్మన్ గుగులోత్ రవీందర్ నాయక్**

నాగారం అక్షిత న్యూస్ : మండల పరిధిలోని లక్ష్మాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో గ్రామ సర్పంచ్ మరియు ఆరోగ్యలక్ష్మి కమిటీ చైర్మన్ గుగులోత్ రవీందర్ నాయక్ ఆధ్వర్యంలో అంగన్వాడీ పిల్లలకు బాలామృతం, కోడిగుడ్ల పంపిణీ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. చిన్నారుల ఆరోగ్య అభివృద్ధి, గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల పోషణ, కిషోర బాలికలు ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అమలు చేస్తున్న పోషకాహార కార్యక్రమాల భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులు ఆరోగ్యంగా పెరగడానికి సరైన సమయంలో సరైన పోషకాహారం అందించడం అత్యంత అవసరమని తెలిపారు. ప్రభుత్వము అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణి స్త్రీలు, బాలింతలు, కిషోర బాలికల కోసం అనేక పోషకాహారాలు అందిస్తోందని, వాటిని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. చిన్నారులకు పౌష్టికాహార పదార్థాలు అందించటం వల్ల శారీరక, మానసిక వికాసం మెరుగుపడుతుందని తెలిపారు. గర్భిణీ స్త్రీలు గర్భాధారణ సమయంలో పోషకాహారం తీసుకోవడం ఎంతో ముఖ్యమని, దీనివల్ల తల్లి ఆరోగ్యం కాపాడడంతోపాటు గర్భంలో ఉన్న శిశువు కూడా ఆరోగ్యంగా పెరుగుతాదని వివరించారు. రక్తహీనత సమస్య గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా కనిపిస్తోందని, దీనిని నివారించడానికి ఐరన్, ప్రోటీన్ విటమిన్లు సమృద్ధిగా ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని సూచించారు. కిషోర బాలికలు ఐరన్ మాత్రలు తీసుకోవడం వల్ల రక్తహీనత సమస్యను తగ్గించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు సమయానికి ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా గర్భాధారణ సమయంలో వచ్చే అనేక సమస్యలను ముందుగానే గుర్తించి నివారించవచ్చని తెలిపారు. గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు చేయించుకోవడం వల్ల తల్లి మరియు శిశువుకు అవసరమైన వైద్య సేవలు అందుబాటులో



ఉంటాయని అన్నారు. సాధారణ ప్రసవాల ద్వారా తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. ప్రతి చిన్నారికి ప్రభుత్వం నిర్వహించిన షెడ్యూల్డ్ ప్రకారం వ్యాక్సిన్లు వేయించుకోవడం ఎంతో అవసరమని, వ్యాక్సిన్లు అనేక ప్రమాదాల వ్యాధుల నుండి పిల్లలను రక్షిస్తాయని వివరించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పోషకాహారం అందించడమే కాకుండా తల్లులకు ఆరోగ్య అవగాహన, పిల్లల పెంపకం విధానాలు, పరిశుభ్రత, సమతుల్య ఆహారం వంటి అంశాలపై కూడా సూచనలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్త ఎం. కవిత, గ్రామపంచాయతీ కార్యదర్శి బి. గోపి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. వెంకన్న, ఏఎన్ఎంలు స్వప్న, ఆఫ్రినా, ఆశ కార్యకర్త ఎం. శోభారాణి, వార్డు మెంబర్ తడకమళ్ళ శృతి, అంగన్వాడి ఆయా కుంటపెల్లి లింగమ్మ, పిల్లల తల్లులు తడకమల్ల ఇందుశ్రీ, శాగంటి సైదమ్మ, గండెల స్నేహ, గండెల మౌనిక, మల్లెపాక ముత్తమ్మ, హాలో రామనర్సమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



# పోలీస్ అక్క', 'నారిశక్తి', 'శివంగి'తో రాష్ట్రానికి ఆదర్శంగా నిర్మల్ మహిళా పోలీసింగ్

**మహిళా దినోత్సవం సందర్భంగా నిర్మల్ జిల్లా మహిళా పోలీసుల ఏడాది విజయాలు**

**మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలి**

**సమాజ మార్పుకు నాయకత్వం వహించాలి**

**మహిళల సాధికారతే ప్రధాన లక్ష్యం**

**జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తన వినూత్న ఆలోచనలతో నిర్మల్ జిల్లాలో మహిళా పోలీసుల ద్వారా అనేక ప్రజోపయోగ కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగుతున్నాయి. గత సంవత్సరం మహిళా దినోత్సవం నుండి ఈ మహిళా దినోత్సవం వరకు మహిళా పోలీస్ సిబ్బంది ప్రజల భద్రత, మహిళల రక్షణ, విద్యార్థుల అవగాహన కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక గుర్తింపు పొంది నేడు ఈ కార్యక్రమాలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి.

**దేశానికి ఆదర్శంగా 'పోలీస్ అక్క'**

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తన సరికొత్త ఆలోచనలతో రూపుదిద్దుకున్న 'పోలీస్ అక్క' కార్యక్రమం ద్వారా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక్కో మహిళా పోలీస్ సిబ్బంది పాఠశాలలను దత్తత తీసుకుని, నెలకు ఒకరోజు విద్యార్థులతో గడుపుతూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటూ భద్రతకు భరోసా కల్పిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో భాగంగా మహిళా పోలీసులు విద్యార్థులతో కలిసి భోజనం చేయడం, రాత్రి అక్కడే బస చేయడం ద్వారా స్నేహపూర్వక వాతావరణంలో పిల్లలతో మమేకమై సమయం గడుపుతున్నారు. మహిళల భద్రత, చట్టాలపై అవగాహన కల్పించడంతో పాటు సైబర్ నేరాలపై అవగాహన, గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్ అంశాలపై వివరించి చిన్నారులకు రక్షణపై చైతన్యం కల్పిస్తున్నారు.

అదేవిధంగా చదువుపై ఆసక్తి పెంచుతూ ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా మోటివేషన్ అందిస్తున్నారు. పిల్లల సమస్యలు, భవిష్యత్తు లక్ష్యాలపై చర్చిస్తూ వారి మనసుల్లో భరోసా నింపుతున్నారు. ఉదయం యోగ, ఫిజికల్ ఎక్సర్‌సైజ్‌లను నేర్పిస్తూ ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల హృదయాల్లో భద్రతా భావన పెరిగి, భయభ్రాంతులు తగ్గి ఆత్మవిశ్వాసం పెరుగుతోందని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ తెలిపారు.

**ప్రతీ బుధవారం 'నారిశక్తి'**

రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా గతేడాది నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన 'నారిశక్తి' కార్యక్రమం నేడు అనేక జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తోంది. ప్రతి బుధవారం మహిళా పోలీస్ సిబ్బంది తమ తమ పోలీస్ స్టేషన్ పరిధుల్లో పెట్రోలింగ్ నిర్వహిస్తూ, డయల్--100 కాల్స్‌కు తక్షణ స్పందన ఇస్తున్నారు.

గ్రామాల్లోని పాఠశాలలు, కాలేజీలను సందర్శిస్తూ పిల్లలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నారు. ట్రాఫిక్ నియమాలు, మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం వల్ల జరిగే ప్రమాదాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు.

విలేజ్ పోలీసింగ్‌లో భాగంగా ప్రతి గ్రామంలో తిరుగుతూ కల్తీ కల్లు, గంజాయి వినియోగం, అక్రమ రవాణా వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. అలాగే వాహన తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు.

**రాష్ట్రంలోనే తొలి 'శివంగి' మహిళా ప్రత్యేక కమాండో దళం**

నిర్మల్ పోలీసింగ్‌లో మరో ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది 'శివంగి' మహిళా ప్రత్యేక కమాండో దళం. రాష్ట్రంలో ఇప్పటివరకు ఏ జిల్లాలో కూడా లేని విధంగా మహిళలు పురుషులతో సమానంగా ముందుకు రావాలన్న సంకల్పంతో జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ మార్గదర్శకత్వంలో 20 మంది మహిళా కానిస్టేబుళ్లను ఎంపిక చేసి 45 రోజుల కఠినమైన ప్రత్యేక శిక్షణ అందించారు.

ఈ మహిళా కమాండో దళాన్ని మంత్రి సీతక్క అధికారికంగా ప్రారంభించారు. తెలంగాణలోనే తొలి మహిళా ప్రత్యేక కమాండో దళంగా 'శివంగి' గుర్తింపు పొందింది.

**శివంగి టీమ్ సాధించిన ఘనతలు**

కప్పన్‌పల్లి అడవుల్లో కూంబింగ్ ఆపరేషన్ నిర్వహించి తప్పిపోయిన నలుగురు మహిళలను గుర్తించి కాపాడటం, భారీ వర్షాల సమయంలో బ్రహ్మపురి, షేక్సాపేట్ కాలనీల్లో రోడ్లపై పడిన చెట్లను తొలగించి ప్రజలకు సహాయం చేయడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా వర్షాకాలంలో చెరువులు, నదుల్లో ప్రమాదాలు జరిగితే ప్రజలను రక్షించేందుకు బాసర గోదావరిలో ప్రత్యేక రెస్క్యూ శిక్షణ కూడా పొందారు.

షి టీమ్,భరోసా కేంద్రం ద్వారా 133 జంటలకు కొత్త జీవితం. నిర్మల్ జిల్లాలోని భరోసా కేంద్రం ద్వారా కుటుంబ సమస్యలు, చిన్న చిన్న మనస్పర్థలు, క్షణికావేశంతో దూరంగా ఉన్న భార్యాభర్తలకు నిశ్నాతుల ద్వారా కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. ఒక ఇన్స్పెక్టర్ మరియు మహిళా ఎస్ఐ పర్యవేక్షణలో సమస్యలను ఓపిగ్గా విని పలుమార్లు కౌన్సెలింగ్ నిర్వహించి కుటుంబాలను మళ్లీ కలపడానికి ప్రయత్నిస్తున్నారు.

ఈ కృషి ఫలితంగా ఇప్పటి వరకు 133 జంటల కుటుంబ జీవితాలు మళ్లీ కలిసేలా చేయడం జరిగింది.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుకు వస్తేనే సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుంది. మహిళల భద్రత, సాధికారత, ఆత్మవిశ్వాసం పెంపొందించడమే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. నిర్మల్ జిల్లాలో మహిళా పోలీసుల ద్వారా 'పోలీస్ అక్క', 'నారిశక్తి', 'శివంగి' వంటి వినూత్న కార్యక్రమాలను చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తూ మహిళల భద్రతకు మరింత బలమైన వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నాము. మహిళలు భయపడకుండా తమ సమస్యలను పోలీసులకు తెలియజేయాలని, సమాజంలో ప్రతి మహిళ గౌరవంగా, సురక్షితంగా జీవించే వాతావరణం కల్పించడం కోసం నిర్మల్ పోలీసులు కట్టుబడి పనిచేస్తున్నారు

# ఆర్య వైశ్యులు రాజకీయాల్లో రాణించాలి

**ఆసిఫాబాద్, అక్షిత ప్రతినిధి:** ఆర్య వైశ్యులు రాజకీయాల్లో రాణించాలని వాసవి క్లబ్ అధ్యక్షులు మరియాల ఉదయ్ బాబు అన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో వార్డు సభ్యులు గా గెలుపొందిన ఆర్యవైశ్య ముద్దు బిడ్డలు చిలువేరు వెంకటేశ్వర్, తణుకు భార్గవి లకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక వాసవి మందిర ఆవరణ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్యవైశ్యులు వ్యాపారంతో పాటు రాజకీయాల్లో రాణించందం ద్వారా ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం ఉంటుందన్నారు. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని గెలవడం గర్వకారణమన్నారు. గెలిపించిన ప్రజల నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా ఎల్లవేళలా వారికి అందుబాటులో ఉండి సేవ చేయాలని సూచించారు.



ఈ అవకాశంతో తమను తాము నిరూపించుకొని భవిష్యత్లో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిష్టించాలని ఆకాంక్షించారు. అనంతరం క్లబ్ సభ్యులు ఇద్దరు వార్డు కౌన్సిలర్ లను శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అంతర్జాతీయ గవర్నర్ అకిరాల శ్రీనివాస్, చార్టర్ అధ్యక్షుడు గంధం శ్రీనివాస్, ఆర్య వైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండా బాలేశ్వర్, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ రావుల శంకర్, క్లబ్ కార్యదర్శి బాల శ్రీనివాస్, కోశాధికారి శ్రీధర్, సభ్యులు పాల్గొన్నారు.

# చెత్తను ఊడ్చి.. చేత్తో పట్టుకొని..

**తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు**

**ఆడుతూ పాడుతూ వైస్ చైర్మన్ అందె మోహన్ శ్రమదానం**

**ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక లో సిబ్బందిని ప్రోత్సహించిన మున్సిపల్ వైస్ చైర్మన్ మోహన్**





**షాద్ నగర్, అక్షిత ప్రతినిధి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో అందరూ భాగస్వాములు కావాలని షాద్ నగర్ మున్సిపల్ వైస్ చైర్మన్ అందె మోహన్ పిలుపునిచ్చారు. శనివారం షాద్ నగర్ పట్టణంలోని 14 వ వార్డులో ప్రగతి ప్రణాళిక చర్యలలో భాగంగా ఆయన స్వయంగా పరిశుద్ధ కార్మికులతో కలిసి ఆడుతూ పాడుతూ శ్రమదానం చేశారు. సిబ్బందికి ప్రోత్సాహకరంగా వైస్ చైర్మన్ మోహన్ స్వయంగా చెత్తను తొలగించారు. తన చేతితో చెత్తను తీసిపారేశారు. మోహన్ ఎలాంటి ఆడంబరాలకు వెళ్లకుండా స్వయంగా ఆడుతూ పాడుతూ శ్రమదానం చేయడంతో ప్రగతి ప్రణాళిక చర్యల కార్యక్రమానికి ఆయన పట్టణంలో హైలెట్ గా నిలిచారు. పురపాలికలో 99 రోజుల ఈ కార్యక్రమన్ని ఆయన స్థానికులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ అందే మోహన్ మాట్లాడుతూ.. వివిధ వార్డు పారిశుద్ధ్య కార్యక్రమాలు, వీధి దీపాలు, తాగునీటి సమస్యలు తలెత్తకుండా పనులను తనతో సహా అందరూ పర్యవేక్షించాలని పలువురు అధికారులకు, సిబ్బందికి సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో పాలకమండలి సభ్యులు అందరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. రహదారులపై చెత్త పేరుకుపోకుండా చూడాలని, డ్రైనేజీ కాలువల్లో మట్టిని ఎప్పటికప్పుడు తొలగించాలని సిబ్బందిని ఆదేశించారు. ముఖ్యంగా వర్షాకాలంలో నీరు నిలిచే గుంతలను గుర్తించి, తక్షణమే పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు రాము, గోపాల్, కొండ యాదయ్య, పాషా, నౌషత్, రవి, చిన్న, రాంపల్లి కృష్ణ, రవి, నందిగామ శ్రీశైలం, శ్రీదేవి, వార్డ్ ఆఫీసర్ అనూష, అంగన్వాడి టీచర్ శోభ తదితరులు పాల్గొన్నారు.

# సదాశివునిపాలెంలో దుబ్బాక చందును పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే సండ్ర



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** సత్తుపల్లి మండలం సదాశినిపాలెం గ్రామంలో ఇటీవల వెన్నుపూసకు సర్జరీ జరిగిన బిఆర్ఎస్ నాయకులు దుబ్బాక చందును బిఆర్ఎస్ నాయకులు సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చందు ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు.ఈకార్యక్రమంలో సదాశివుని పాలెం బిఆర్ఎస్ పార్టీ నాయకులు కాల్నేని వెంకటేశ్వరరావు,మందపాటి సూర్య ప్రకాశ్ రెడ్డి, తుంబూరు దామోదర్ రెడ్డి, కర్నాటి భద్రం, పర్సా కృష్ణ,దుబ్బాక చైతన్య, యశోద, కీర్తి,ముసుపట్ల సాంబశివరావు, మామిళ్ళ వెంకటేశ్వరరావు, గద్దల చిట్టియ్య, కందుకూరి కోటయ్య, మల్లాది వెంకట్, రేపాని నరసింహారావు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



# ఎద్దు ఏడ్చిన ఎవుసం రైతు ఏడ్చిన రాజ్యం బాగుపడదు

**రైతు పోరుబాటలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** రైతులను అన్నీ విధాల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండల కేంద్రంలో నిర్వహించిన రైతు పోరు బాట కార్యక్రమంలో అన్నారు. ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి, వాటిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. వరంగల్ డిక్లరేషన్ లో సైతం రైతులకు ఇచ్చిన అనేక హామీలు ఈ ప్రభుత్వం అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా డబ్బులు విడుదల చేయాలని, రూ. 2 లక్షల రుణమాఫీ ప్రతీ రైతుకు చేయాలని, ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన ఇన్సూరెన్స్ పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా రైతు పోరుబాట కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామంలోని రైతులను నుండి దరఖాస్తులు సేకరించి రానున్న అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని అన్నారు. రైతుల ఖాతాలో వేయాల్సిన 9 వేల కోట్లను కాంట్రాక్టర్ల కు చెల్లించి వారి ద్వారా వచ్చే కమీషన్లు రాహుల్ గాంధీకి ముట్టచెప్పేందుకే రైతులకు రైతు భరోసా వేయలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన బి ప్రగతి నివేదిక కార్యక్రమాలకు గ్రామాల్లో ప్రజల్లోకి వెళ్ళే దమ్ము కాంగ్రెస్ ఎమ్మెల్యే లకు లేదు.

ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు పర్చకుండా అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు.. ప్రజా పాలన ద్వారా గతంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిలో ఎన్ని నెరవేర్చారు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్, పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్, నిజామాబాద్ ఎమ్మెల్యే సూర్యనారాయణ , రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, జిల్లా, మండల అధ్యక్షులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతో ఆర్థికాభివృద్ధి, సామాజిక చైతన్యం సాధ్యం...

**గాంధీ పార్క్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు**

**పాల్గొన్న ఎమ్మెల్సీ దండే విఠల్**



**ఆసిఫాబాద్, అక్షిత బ్యూరో:** మహిళా సాధికారత వల్ల ఆర్థికాభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం సాధ్యం అవుతుందని ఎమ్మెల్సీ దండే విఠల్ అన్నారు.ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా రెండవ రోజు శనివారం కాగజ్‌నగర్ పట్టణంలోని గాంధీ పార్క్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించి సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ పథకాలను మహిళలు అందిపుచ్చుకుని స్వయం సమృద్ధి సాధించాలని వ ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న మహిళలను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సి ఓ డీఎంఎ హైదరాబాద్ నుండి ప్రత్యేక అధికారి సాయి , మున్సిపల్ చైర్‌పర్సన్ షహీన్ సుల్తానా , వైస్ చైర్‌పర్సన్ డా. కొత్తపల్లి అనిత , మున్సిపల్ కమిషనర్ బట్టు తిరుపతి మరియు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ.బి. రమాదేవి ,మున్సిపల్ సిబ్బంది, ఆర్‌పీలు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, కౌన్సిలర్లు మరియు పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెనుబల్లి మండలంలో అక్రమ మైనింగ్



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :** పెనుబల్లి మండలం లోని ఏజెన్సీలో గిరిజనేతరులకు పర్మిషన్ ఎవరు ఇచ్చారు? అక్రమ మైనింగ్ ,అక్రమ మట్టి తోలకాలు జరుగుతున్నా నిద్రావస్థలో రెవిన్యూ, ఫారెస్టు ,రిజర్వ్ ఫారెస్ట్ ,మైనింగ్ శాఖ అధికారులు ఉన్నారు.ఎన్ని క్యూబిక్ మీటర్లు ? ఎవరి పేరుమీద పర్మిషన్ ఇచ్చారు ?పర్మిషన్ ఎవరు ఇచ్చారు ?

ఈ క్రషర్ వల్ల గ్రానైట్ తవ్వకాల వల్ల చుట్టుపక్కల గ్రామాల్లోని దుమ్ము ధూళి వాయు కాలుష్యం వల్ల వరి పొగాకు పత్తి మిరప మరియు మామిడి తోటలు కాతా పూతా లేక రైతులు ఆందోళన చెందుతున్నారు. అక్రమ క్రషర్ మైనింగ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలు 100 నుంచి 150 ఎకరాల భూసారం దెబ్బతిని జల వనరులు అడుగంటడంతో రైతుల పంటలు దిగుబడి లేక అప్పుల ఊబిలో రైతులు కూరుకుపోతున్నారు.కనీసం ప్రజలకు రైతులకు న్యాయం చేయని అధికారులను ఏమనాలి ?సంబంధిత రెవెన్యూ ఫారెస్ట్ రిజ్వర్ ఫారెస్ట్ గ్రామపంచాయతీ కార్యదర్శులు రైతుల పక్షమా

## శాంతి భద్రతల పరిరక్షణకు సహకరించాలి

**దామరగిద్ద ఎస్సై రాజు**

**దొంగతనాల పట్ల అప్రమత్తం ఉండాలి**

**ప్రతి గ్రామంలో దేవాలయల వద్ద స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి**

**అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలి**



**నారాయణ పేట,అక్షిత ప్రతినిధి:** జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్ ఆదేశాల మేరకు దామరగిద్ద మండలంలోనిలి సర్పంచులు,ఉప సర్పంచులు,దేవాలయ పూజారులతో దామరగిద్ద పోలీస్ స్టేషన్‌లో ఎస్సై రాజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు.గ్రామాల్లో భద్రతను మరింత బలోపేతం చేయడం,దొంగతనాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ... గ్రామాల్లోని దేవాలయాలలో ఉన్న విలువైన ఆభరణాలు,ఇతర వస్తువులను భద్రత దృష్ట్యా బ్యాంకుల లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు.అలాగే దేవాలయాలకు పటిష్టమైన లాకింగ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

గ్రామాల్లో ప్రజలు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే నేరాల నియంత్రణకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు. గ్రామాల్లో అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులు లేదా కొత్తగా వచ్చిన వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని సూచించారు.

గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణలో సర్పంచులు, గ్రామ పెద్దలు,దేవాలయ కమిటీ సభ్యులు పోలీసులతో సమన్వయం చేసుకుంటూ పనిచేయాలని కోరారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరిస్తే నేరాలను సమర్థవంతంగా అరికట్టవచ్చని ఎస్సై తెలిపారు.ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది,మండల పరిధిలోని సర్పంచులు,ఉప సర్పంచులు,దేవాలయ పూజారులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వచేసిన పిడిఎస్ రైస్ పట్టివేత

**అక్రమ పిడిఎస్ రేషన్ బియ్యం నిల్వలపై నర్వ పోలీసుల దాడి**

**ఒకరిపై కేసు నమోదు**




**మక్తల్, అక్షిత ప్రతినిధి:** నారాయణపేట జిల్లా నర్వ మండల పరిధిలోని యాంకి గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన పి.డి.ఎస్ (రేషన్) బియ్యాన్ని శనివారం స్వాధీనం చేసుకున్నట్లు నర్వ సబ్ ఇన్‌స్పెక్టర్ పబ్బతి రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు.వివరాలు ఎలా ఉన్నాయి నమ్మదగిన సమాచారం మేరకు నర్వ ఎస్.హెచ్.ఓ ఎస్సై పబ్బతి రమేష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది యాంకి గ్రామంలో తనిఖీలు నిర్వహించారు.ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన ఎరుకలి శ్రీనివాసులు (41),తండ్రి: మాసన్న,తన నివాసంలో అక్రమంగా నిల్వ ఉంచిన 19 బస్తాల (సుమారు 5.80 క్వింటాళ్లు) రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు.స్వాధీనం చేసుకున్న బియ్యం విలువ సుమారు రూ.14,500/- ఉంటుందని అధికారులు ధృవీకరించారు.నిందితుడు చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుండి తక్కువ ధరకు బియ్యాన్ని సేకరించి,ఇక్కడ అక్రమంగా నిల్వ చేసినట్లు విచారణలో తేలింది.పంచాయతీదారుల సమక్షంలో పంచనామా నిర్వహించి బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్.ఐ తెలిపారు.నర్వ మండల ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తహసీల్దార్ ఎ.నాగరాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిపై చట్టపరమైన చర్యలు ప్రారంభించామని ఎస్.ఐ పబ్బతి రమేష్ పేర్కొన్నారు.ప్రభుత్వ బియ్యాన్ని అక్రమంగా తరలించినా లేదా విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.